క్లుప్తంగా

లైజన్ సెల్ కేటాయింపు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు సింగరేణి ప్రధాన కార్యాలయంలో లైజన్ సెల్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సీపీపీ జీఎం జక్కం రమేష్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావుకు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు


పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీరమాకాంత్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్, ఎంపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నే శ్రీనివాస్, జీఎల్‌జే గాంధీ పాల్గొన్నారు.

సుస్మితకు అభినందన

సూపర్‌బజార్(కొత్తగూడెం): హైదరాబాద్‌లోని శిల్పారామంలో జరిగిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో జిల్లా నుంచి పోస్టర్ మేకింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి పొందిన కె.సుస్మితను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తన చాబర్‌లో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రపటాన్ని గీసి సుస్మిత బహుమతిగా అందజేశారు.

డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇల్లెందు: విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈఓ పి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇల్లెందు ఎంఈఓ కార్యాలయం వద్ద టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. పాపారావు, రాంబాబు, జయరాజు, అన్నపూర్ణ, రాందాస్ పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో...



డైరీలు ఆవిష్కరిస్తున్న భట్టి, కూనంనేని

పాల్వంచ: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్142) నూతన సంవత్సర డైరీని శుక్రవారం హైదరాబాద్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. క్యాలెండర్లను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఎండీ ఖాజామొయినుద్దీన్, కేవీ రామారావు, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, శివరాం పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చండి

జూలూరుపాడు: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదికొండ వెంకటప్పయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జూలూరుపాడులో మాట్లాడుతూ... ఎస్సీ జాబితాలో 59 ఉపకులాలు ఉండగా, 60వ ఉపకులంగా చాకలి కులాన్ని చేర్చాలన్నారు. పలు రాష్ట్రాల్లో చాకలి కులం ఎస్సీ జాబితాలో ఉందని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ ఉండటంతో తీరని అన్యాయం జరుగుతోందన్నారు.

సంక్రాంతి సంబురాలు


శ్రీరాగా పాఠశాలలో భోగి మంటలు...

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మేదరబస్తీలోని శ్రీరాగా, రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, సంక్రాంతి పండుగ సెట్టింగులు, విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్‌లతో సంబురాలు అంబరాన్నంటాయి.


మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో...

దొంగలున్నారు జాగ్రత్త..

- సంక్రాంతికి వరుస సెలవులు
- ఊళ్లకు వెళ్లడంతో ఇళ్లకు తాళాలు
- పగలు రెక్కీ... రాత్రి చోరీలకు దొంగల యత్నం
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు



కొత్తగూడెంటౌన్/సుజాతనగర్: సంక్రాంతి పండుగకు వరుసగా సెలవులు రావడంతో అందరూ బంధువులు, ఇతర ప్రాంతాలకు పండుగ రోజుల్లో సరదాగా గడిపేందుకు పయనవుతున్నారు. ఇలా పయనమయ్యే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని గస్తీ ఏర్పాటు చేస్తామంటున్నారు కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్. పండుగ రోజుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు. బంగారం, విలువైన సామాన్లు, నగదును ఇంట్లో ఉంచి వెళ్లొద్దని చెబుతున్నారు. దొంగలు సెలవులకు ముందు రోజుల నుంచి ప్రతీ గల్లీ తిరిగి తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించి రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతుంటారు. చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చినా అర్ధరాత్రులు, లేదా పట్టపగలు ఎవరూ లేని సమయంలో చోరీకి పాల్పడుతుంటారని జాగ్రత్తలు పాల్పడుతుంటారని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించండి...

- ప్రజలు ఊరికి వెళితే స్థానిక పోలీసు స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.
- ముందస్తుగా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలి.
- తద్వారా రాత్రి సమయాల్లో ఆయా వీధుల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తారు.
- బంగారం, విలువైన సామన్లు, డబ్బులు వంటివి బ్యాంకు లాకర్లలో దాచుకోవాలి లేదంటే వెంట తీసుకువెళ్లాలి.
- ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే అప్రమత్తం చేయమని ఇరుగు పొరుగుకు వారిని కోరాలి.
- సీసీ కెమెరాలను అమర్చుకుని మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షించాలి.
- ఊరెళ్లేటప్పుడు తాళాలు సరిచూసుకోవాలి.

సమాచారం ఇస్తే నిఘా పెడతాం...



ప్రజలు పండుగకు ఊరికి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇస్తే ఆ గల్లీలో గస్తీ నిర్వహిస్తాం. ఇంట్లో విలువైన సామగ్రిని జాగ్రత్త పరుచుకోవాలి. దూరప్రాంతాలకు వెళ్తే ఇంటి చుట్టుపక్కల వారికి చెప్పి ఇంటి వైపు చూడమని చెప్పాలి. స్థానికంగా ఉండే పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే పెట్రోలింగ్ నిర్వహిస్తాం.

– ఎం.కరుణాకర్, సీఐ, కొత్తగూడెం వన్‌టౌన్

రైతు రుణమాఫీ అమలు చేయండి


మాట్లాడుతున్న భిక్షపతి

ఇల్లెందు: తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చిందని, అందులో రైతు రుణమాఫీ ముఖ్యమైన హామీ ఉందని, అలాగే రైతుబంధు కూడా వెంటనే అమలు చేయాలని న్యూడెమోక్రసీ అనుబంధ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లెందులోని ఎన్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో రైతులను నాటి సీఎం కేసీఆర్ మోసం చేయటం వల్లే కాంగ్రెస్‌కు రైతులు, కూలీలు పట్టం కట్టారని తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు కేసులు ఎత్తివేయాలని, రైతు ఆత్మహత్యలను నివారించాలని, ఆత్మహత్యలకు పాల్పడిన వారికి పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను అదుకోవాలని కోరారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్, జిల్లా కార్యదర్శి యదళ్లపల్లి సత్యం, రామ్మూర్తి, హరోజ్య, రాజన్న, గోపాల్ పాల్గొన్నారు.

నిరుపేదలకు నోటీసులు ఇవ్వడం అన్యాయం


ధర్నా చేస్తున్న బాధితులు

ఇల్లెందురూరల్: రాజీవ్‌నగర్ తండా వద్ద పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని ఆదేశిస్తూ అటవీశాఖ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బాధితులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించి ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎఫ్‌డీఓ వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు నబీ, ఆలేటి కిరణ్ మాట్లాడుతూ.. ఐదేళ్ల క్రితం పేదలు ఖాళీ జాగాలలో నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు ఖాళీ చేయాలని ఆదేశించడం సరైంది కాదన్నారు. గతంలో ఇదే భూమి తమదంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారని గుర్తుచేశారు. నేడు అటవీశాఖ అధికారులు కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణం నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, ధరావత్ రాందాస్, వీరభద్రం, హుస్సేన్, వైకుంఠం, సంతోష్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు క్వార్టర్ కేటాయించండి


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఇల్లెందు: సింగరేణి కాలరీస్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జీఎం జాన్‌ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆ సంఘం పౌండర్ సభ్యులు పంజాల శ్రీనివాస్ తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న బీసీ ఉద్యోగుల సంక్షేమ కోసం జేకే ఏరియాలో కార్యాలయం ఏర్పాటుకు సింగరేణి క్వార్టర్ కేటాయించాలని, లైజన్ ఆఫీసర్‌ను నియమించాలని కోరారు. స్పందించిన జీఎం సీఎండీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి.పూర్ణచందర్‌రావు, బందారు కోట సాంబయ్య, ఎస్‌వీఎస్ఎన్ రాజు, యాదగిరి, అన్వర్, రవి కుమార్, సతీస్, విజయ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సింగరేణి గెస్ట్ హౌజ్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్యను సత్కరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

ఐఎఫ్‌టీయూలో చేరిక


నినాదాలు చేస్తున్న డ్రైవర్లు

టేకులపల్లి: కోయగూడెం ఓపెన్‌కాస్టు నుంచి ఇల్లెందు, కొత్తగూడెం డంపింగ్, బీపీఎల్ తదితర ప్రాంతాలకు బొగ్గు రవాణా చేసే టిప్పర్ డ్రైవర్లు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా అనుబంధ ఐఎఫ్‌టీయూలో చేరారు. ఈ మేరకు శుక్రవారం కేటీసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా నేత జర్పుల సుందర్ మాట్లాడుతూ.... కేటీసీ నుంచి బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలు ఐదేళ్లుగా పెంచడం లేదని, దీనివల్ల డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రవాణా రంగాన్ని అంబానీ, అదానీలకు అప్పజెప్పాలనే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన డ్రైవర్ వ్యతిరేక చట్టం (భారతీయాన్యాయ సంహిత106/2 హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. ఈ చట్టం రద్దుకు డ్రైవర్ల అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు మదార్, నరేష్, కోటేశ్వరరావు, వీరభద్రం, సుధీర్, రఘు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం


మాట్లాడుతున్న డీఆర్‌ఓ సాల్మన్‌రాజ్

ఇల్లెందురూరల్: మూడు నెలలకోసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం పట్ల ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమావేశంలోనూ ఇదే తంతు కొనసాగుతోందని, గైర్హాజరు అయిన వారిపై చర్యలు కోరుతూ మండల పరిషత్ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగింది. రైతులు తమ భూములలో బోర్లు వేసుకునేందుకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని, కాసులు ఇస్తేనే అనుమతి ఇస్తున్నారని కొమరారం ఎంపీటీసీ బిచ్చా అటవీశాఖ అధికారులను నిలదీశారు. కనీసం గిరివికాస్ పథకంలో భాగంగా మంజూరైన బోర్లను కూడా వేయనీయడం లేదని ఒక్కో రైతు రూ.15 వేల వరకు చెల్లించుకోవాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లెందు ఏజెన్సీ గ్రామాలకు పెద్ద దిక్కైన కొమరారం పీహెచ్‌సీలో ఒక్కరే వైద్యులు విధుల్లో ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందని, మరో వైద్యుడిని నియమించాలని ప్రజాప్రతినిధులు కోరారు. కొన్ని ప్రదాన శాఖల నుంచి సర్వసభ్య సమావేశానికి ఒక్కరు కూడా హాజరు కావడం లేదని అటువంటి వారిపై చర్యలు కోరుతూ ఉన్నతాధికారులకు నివేదించేలా తీర్మానం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ చిరంజీవి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీనివాస్

పాల్వంచరూరల్: కోడి పందాలు, జూదం ఆడటం చట్టరీత్యా నేరం.. ఆడినా, నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్‌ఐ బి.శ్రీనివాస్ హెచ్చరించారు. దంతలబోరు గ్రామంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. కోడిపందాలను ఎవరూ నిర్వహించవద్దని, ఆడవద్దని, సరదాల కోసం కేసుల్లో ఇరక్కోవద్దన్నారు. కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండగను జరుపుకోవాలని కోరారు.

రగ్గులు పంపిణీ


క్రికెట్ జట్టుకు టీ షర్టులు అందజేస్తున్న దృశ్యం

సుజాతనగర్: సుజాతనగర్‌కు చెందిన శ్రీ శ్రీనివాస జ్యూయలరీ నిర్వాహకులు దూపకుంట్ల పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో ఆయన కుమారులు శుక్రవారం పలువురు నిరుపేదలకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిరాశ్రయులను గుర్తించి రగ్గులు అందజేశారు. అదేవిధంగా సుజాతనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో క్రికెట్ ఆడుతున్న నాలుగు జట్లకు 40 టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దూపకుంట్ల సునీల్‌కుమార్, నర్మద, అనిల్‌కుమార్, అలేఖ్య పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

సుజాతనగర్: పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి.శిరీష అన్నారు. తహసీల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ఓటు నమోదు కోసం తప్పనిసరిగా ఓటు ఎపిక్ నంబర్ ఉండాలన్నారు. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2020 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయిన వారందరూ అర్హులని తెలిపారు.

అర్హులందరికీ 'సంక్షేమం' అందుతుంది..


ఎమ్మెల్యే కనకయ్యను సన్మానిస్తున్న పాస్టర్లు

టేకులపల్లి: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం పాస్టర్స్ ఫెలోషిప్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గోలియా తండాలోని బేతెస్థ చర్చిలో ఏర్పాటు చేసిన పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేద పాస్టర్లకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని, క్రైస్తవులకు శ్మశాన వాటిక ఏర్పాటుకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్నివర్గాలతో పాటు మైనారిటీలకు రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్లు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కృష్ణవేణి, పాస్టర్ల సంఘం జిల్లా నేత విజయకుమార్, మండల అధ్యక్షుడు జాన్‌రాజ్, ఉపాధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి బోయాజ్, సహాయ కార్యదర్శి అబ్రహం, దేవరాజ్, సంధ్యారాణి, దయాకర్, ఆర్‌ఐలు రత్తయ్య, వెంకటేశ్వర్లు, బోడ మంగీలాల్, రెడ్యానాయక్, నర్సింగ్ లక్ష్మయ్య, మధురెడ్డి, పోశాలు, సంజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అభివృద్ధికి సహకారం...

ఇల్లెందు: పట్టణంలో అతి పెద్ద కుల సంఘం పద్మశాలీ సంఘానికి తన సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బుగ్గవాగు సమీపంలోని సంఘం ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. మాచర్ల రాంచందర్, రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు, మంచికట్ల శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్, బాస శ్రీనివాస్, గడదాసు నాగేశ్వరరావు, యలగందుల రాజేశ్వరరావు, పి. రఘురాములు, మామిడి భిక్షపతి, బోగ సారయ్య, యలగందుల నారాయణ, కోట సత్యనారాయణ, శ్రీరాముల రాంచందర్, ఆడెపు కుమార్ పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి


పాల్వంచ: బహుమతులు అందిస్తున్న కొత్వాల


టేకులపల్లి: పోటీలను ప్రారంభిస్తున్న సురేందర్

పాల్వంచ: యువత క్రీడల పట్ల మక్కువ పెంపొందించుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో బొందిలి హరి మెమోరియల్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి భద్రాచలం డిపో-7 జట్టుకు రూ.40వేల నగదు, షీల్డ్ బహుకరించారు. ద్వితీయ జగన్నాథపురంకు చెందిన ఫ్రెండ్స్-7 జట్టుకు రూ.20వేల నగదును అందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, స్నేహబంధానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, మహేశ్, నిర్వాహకులు ఫరీదు, మణికంఠ, నాగసత్యం, సంతోశ్, గణేశ్, ఎం.శ్రీకాంత్, పి.మహేశ్, పండు, కుమ్మరికుంట్ల శ్రీనివాస్, తంబళ్ల వెంకటనారాయణ, మస్తాన్, రాము, భరత్, చారి, హబీబ్, రాంబాబు, అశోక్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

టేకులపల్లి: ఉమ్మడి గంగారం పంచాయతీ పరిధిలోని సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, సురేందర్ సోదరుల సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శుక్రవారం ఇల్లెందు నియోజకవర్గ యువజన నేత పూనెం సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఆడి రాణించాలని కోరారు. గంగారం, సంపత్‌నగర్, మేళ్లమడుగు, చింతోనిచెలక, సిద్దారం, గొల్లపల్లి, శంభునిగూడెం గ్రామాల నుంచి మొత్తం 24 జట్లు పోటీలో తలపడనున్నాయి. ఈనెల 16 వరకు పోటీలు జరగనున్నాయి. మొదటి బహుమతి రూ.10,016, ద్వితీయ రూ.5,016, తృతీయ రూ.2,016 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్‌లు సమ్మయ్య, మాడె మధు, మాజీ సర్పంచ్ బాడిశ సమ్మయ్య, జోగ రామనాథం, కల్తి కృష్ణ, జోగ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న రమేష్

కొత్తగూడెంఅర్బన్: మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) బలోపేతానికి కృషి చేయాలని ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాదే రమేష్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని సూర్యా ప్యాలెస్ హోటల్‌లో జిల్లా అధ్యక్షుడు కనుకు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎంజేఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. రమేష్ మాట్లాడుతూ.. ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. మందకృష్ణ ఆశయ సాధనకు అనుగుణంగా ఎంజేఎఫ్ పని చేస్తుందని, వర్గీకరణ విషయంలో బీజేపీతో మందకృష్ణ నడుస్తుండడం వలన వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నిక చేసి ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కనుకు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షుడిగా కనుకు రమేష్, కార్యదర్శి, ప్రధాన కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను, మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు డివిజన్ కమిటీలను ఎన్నిక చేశారు.

యువతకు ఉపాధి కల్పించాలి

సింగరేణి(కొత్తగూడెం): కొత్త గనులు ఏర్పాటు చేసిన స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని బీఎంఎస్ నాయకులు సింగరేణి నూతన సీఎండీ ఎన్.బలరామ్‌ను కోరారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా బీఎంఎస్ ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో సింగరేణి భవన్‌లో సీఎండీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పాలనలో కంపెనీ జువాలజికల్ సర్వే నిర్వహించి రూ.కోట్లు ఖర్చు చేసి టెండర్లలో పాల్గొనకుండా బొగ్గు నిక్షేపాలను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసుకుని నూతన గనులు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 11 ఏరియాల్లో కార్మికుల ప్రధాన సమస్యలైన అలియాస్ పేర్ల మార్పిడి, డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ప్రక్రియను మార్పు చేసి కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు. పవన్ కుమార్, నర్సింగరావు, సింగార శ్రీను, నర్సయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


సీఎండీ బలరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఎంఎస్ నాయకులు

స్వామి వివేకానంద అందరికీ ఆదర్శం..


కొత్తగూడెంఅర్బన్: గణేష్ టెంపుల్ ఏరియాలో..

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పలు విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద జీవితం మనందరికీ ఆదర్శవంతమైనదని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమూర్తి వివేకానంద అని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందురూరల్: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


జూలూరుపాడు: వివేకానంద జయంతి సందర్భంగా మొక్క నాటుతున్న స్థానికులు


పాల్వంచరూరల్: గురుకుల కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


కొత్తగూడెంటౌన్: కోర్టులో నివాళులర్పిస్తున్న జడ్జి పాటిల్‌వసంత్ తదితరులు